ఆదివారం 27 అక్టోబరు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/






విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com







ఇది కర్ఫ్యూ కాదు.. దీపావళి పండుగకు ఎలాంటి ఆంక్షలు లేవు.. 2లో





అర్ధరాత్రి బీఎండబ్ల్యూ కారులో వచ్చి యువతి దొంగతనం.. ఏం కొట్టేసిందో తెలిస్తే షాకే.... 3లో





మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ టైటిల్... భారత మహిళదే.. 3లో





త్వరలోనే 'మేడిన్ ఇండియా' విమానాలు: ప్రధాని మోదీ 3లో


# అంతా కేసీఆర్ ఆదేశాలతోనే ..

## కాళేశ్వరం కమిషన్ ముందుకు కీలక ఆదారాలు..?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన డాక్యుమెంట్లనీ జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలోని ఎంక్వయిరీ కమిషన్‌కు చేరుకున్నాయి. వ్యాప్కోస్ రూపొందించిన డీపీఆర్‌లో తొలుత లెక్కలేసుకున్న అంచనా వ్యయాన్ని ఆ తర్వాత కొన్ని సవరణలతో పెంచడానికి అప్పటి సీఎం హోదాలో కేసీఆర్ ఆమోదం తెలిపారని రిటైర్డ్ ఈ-ఇన్-సీ (రామగుండం) నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. క్రాస్ ఎగ్జామినేషన్ ప్రాసెస్‌లో భాగంగా మూడు రోజుల పాటు 277 ప్రశ్నలకు ఆయన నుంచి జస్టిస్ ఘోష్ సమాధానాలు రాబట్టారు. అంచనా వ్యయం పెంచాలనే నిర్ణయంతో పాటు మూడు బ్యారేజీల డిజైన్లు, డ్రాయింగ్‌లను ఖరారు చేయడానికి కూడా కేసీఆర్ ఆమోదం తెలిపినట్లు కమషన్‌కు వివరించారు. జస్టిస్ ఘోష్ ఎదుట సోమవారం హాజరైన నల్లా వెంకటేశ్వర్లు... మౌఖికంగా చెప్పిన సమాధానాలన్నింటికి సంబంధించిన డాక్యుమెంట్లను, సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల మినిట్స్ కాపీలను అందజేశారు. చివరకు బ్యారేజీలలో నీళ్లు నింపడానికి సైతం ప్రభుత్వ పెద్ద (అప్పటి సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి) నుంచే ఆదేశాలు వచ్చాయని తెలిపారు. తొలుత రూపొందించిన డీపీఆర్ లో ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని సవరిస్తూ అధికారులు చేసిన ప్రతిపాదనలను వివిధ సమావేశాల్లో చర్చించామని, చివరకు సీఎం హోదాలో కేసీఆర్ విధాన నిర్ణయం తీసుకుని ఆ ప్రపోజల్స్‌కు ఆమోదం తెలిపారని నల్లా వెంకటేశ్వర్లు వివరించారు. అన్నారం బ్యారేజీ యాక్సిస్‌కు సంబంధించి డీపీఆర్‌లో స్పష్టమైన నిర్ణయం ఉన్నా కేంద్ర జల సంఘం ఆమోదం లభించిన తర్వాత మార్పులు జరిగాని మూడు రోజుల ముందు చెప్పిన అంశాన్ని ధృవీకరించే తీరులో డాక్యుమెంట్లను, కమ్యూనికేషన్ ఉత్తర్వులను కమిషన్‌కు అందజేశారు. బ్యారేజీల డిజైన్లు, డ్రాయింగ్‌లు ఫైనల్ కావడానికి ముందు నిర్వహించిన జియో టెక్నికల్ ఫౌండేషన్ మ్యాప్‌లను, డ్రాయింగ్‌లను, టెక్నికల్ వివరాలను తెలియజేసే డాక్యుమెంట్లను కూడా సమర్పించారు. మూడు బ్యారేజీలకు సంబంధించిన విడివిడి డీపీఆర్‌లను, అంచనా వ్యయాన్ని, టెక్నికల్ అంశాల ప్రతులను కూడా కమిషన్‌కు ఇచ్చారు. షీట్ పైల్స్, సీకెంట్ పైల్స్, వెంట్స్, ఫ్లడ్ ఛానెల్స్ తదితర అంశాలను వివరించే డాక్యుమెంట్లను కూడా అందజేశారు. మేడిగడ్డ బ్యారేజీలో ఏడవ బ్లాకులోని కొన్ని పిల్లర్లు భూమిలోకి కుంగిపోవడానికి, డ్యామేజీ కావడానికి దారితీసిన కారణాలపై జస్టిస్ ఘోష్ ప్రశ్నించగా.. ఆపరేషన్, మెయింటెనెన్స్ లేకపోవడంతో పాటు పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేయడం, డిశ్చార్జి పరిమాణం ఎక్కువగా ఉండడం, ఎనర్జీ డిస్సిమేషన్‌లో అంచనాలు తప్పడం కారణాలుగా పేర్కొన్నారు. అప్పటి సీఎంగా కేసీఆర్ ఆదేశాలతోనే మాగ్జిమమ్ స్థాయికి నీటిని స్టోర్ చేయాల్సి వచ్చిందని, టెక్నికల్‌గా టెయిల్ వాటర్ లభ్యత లేకపోవడం, గేట్ల ఆపరేషన్ సక్రమంగా లేకపోవడం కూడా ప్రధాన కారణాల్లో కొన్ని అని కమిషన్‌కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణం సమయంలో పనిచేసిన సీఈ, ఎస్ఈ, ఈఈల పేర్లను తీసుకున్న జస్టిస్ ఘోష్... సీకెంట్ పైల్స్ వాడాలంటూ సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ సీఈ ఇచ్చిన ఆదేశాలు, సూచనలకు సంబంధించిన ఫైళ్ళను కూడా కమిషన్‌కు అందజేశారు. బ్యారేజీల నిర్మాణానికి తప్పనిసరిగా అవసరమైన అనుమతుల జాబితాను కూడా అందించారు. తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చి లేబొరేటరీ చేసిన 2-డీ, 3-డీ స్టడీ రిపోర్టులను కూడా ఇచ్చారు.కాగా... ఇప్పటివరకూ టెక్నికల్ అంశాలపై పూర్తి ఫోకస్ పెట్టిన జస్టిస్ ఘోష్... ఆర్థిక అంశాలు, విధాన నిర్ణయాలకు సంబంధించిన ఎంక్వయిరీ, క్రాస్ ఎగ్జామినేషన్‌ను త్వరలో చేపట్టనున్నారు. ఆర్థిక అంశాలకు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సహా ఇరిగేషన్ డిపార్టుమెంటులోని అకౌంట్స్ విభాగం, ఫీల్డ్ ఇంజినీర్ల ప్రతిపాదనలు, హై పవర్ కమిటీలో జరిగిన చర్చలు, ఆమోదం తెలుపుతూ తీసుకున్న నిర్ణయాలు...


మిగతా.. 2లో




## సీఎం రేవంత్ సెక్యూరిటీలో కీలక మార్పులు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28: బెటాలియన్ పోలీసుల ఆందోళనలతో తెలంగాణ పోలీస్ శాఖ అప్రమత్తమైంది. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రత సిబ్బందిని మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు సీఎం ఇంటివద్ద విధులు నిర్వహించిన బెటాలియన్ పోలీస్ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ మార్చింది. ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులను నియమించారు. ఈ మార్పులను సోమవారం నుంచే అమలు చేశారు. కాగా, గతకొన్ని రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనలు చేస్తున్నారు. కర్నాటక, తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇప్పటికే సెలవుల విషయంలో వెనక్కి తగ్గినట్లు పోలీస్ శాఖ ప్రకటన విడుదల చేసినా ఆందోళనలు ఆగడం లేదు. దీంతో సీఎ రేవంత్ ఇంటివద్ద విధులు నిర్వహిస్తున్న బెటాలియన్ పోలీసులను మారుస్తూ డిపార్ట్‌మెట్ కీలక నిర్ణయం తీసుకుంది.

## తెలంగాణలో విద్యుత్ ఛార్జీల పెంపు ఇప్పట్లో లేనట్లే...?




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28: తెలంగాణలో విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను ఈఆర్సీ తిరస్కరించింది. 800 యూనిట్లు దాటితే 10 నుంచి 50 శానికి ఫిక్స్‌డ్ ఛార్జీలు పెంచేందుకు అనుమతి ఇవ్వాలని డిస్కంలు ప్రతిపాదన చేశాయి. సుదీర్ఘ చర్చల అనంతరం డిస్కంల ప్రతిపాదనను ఈఆర్సీ తిరస్కరించింది. కాగా, ఇటీవల రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు సవరించాలని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నెలకు 800 యూనిట్ల కంటే ఎక్కువ యూనిట్ల కరెంటు వాడితే స్థిరఛార్జీని రూ.10 నుంచి రూ.50 పెంచాలని తెలిపాయి. ఈ ప్రతిపాదనలపై ఈఆర్సీ విచారణ పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో కరెంట్ ఛార్జీలు ఎలా ఉన్నాయనే వివరాలతో డిస్కంలు ఈఆర్సీకి తాజాగా నివేదికను అందజేశాయి. పరిశీలన అనంతరం పెంపు ప్రతిపాదనను ఈఆర్సీ తిరస్కరించింది.

### రూ.8 కోట్లు ఇవ్వలేదని ప్రియుడితో కలిసి

## భర్తను హత్య చేసి.. పోలీసులకు దొరక్కుండా..



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 28: కర్ణాటకలో కొన్ని రోజుల క్రితం వెలుగు చూసిన ఓ హత్య కేసు మూలాలు తెలంగాణలో బయటపడ్డాయి. రూ.8 కోట్లు ఇవ్వని కారణంగా హైదరాబాద్‌కు చెందిన ఓ వివాహిత తన ప్రేమికుడితో కలిసి భర్తను చంపి మృతదేహాన్ని కర్ణాటకలో వదిలించుకున్నట్టు తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అక్టోబర్ 8న హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి రమేశ్ (54) మృతదేహం కర్ణాటకలో లభించింది. కొడగు జిల్లాలోని ఓ కాఫీ తోటలో పూర్తిగా దగ్ధమైన స్థితిలో మృతదేహం లభించింది. దీంతో, పోలీసులు సీసీటీవీ ఫుటేజీని జల్లెడ పట్టగా ఎరుపు రంగు మెర్సిడీజ్ కారుపై వారి దృష్టి పడింది. ఆ కారు రమేశ్ పేరిట రిజిస్టర్ అయి ఉందని, అతడు కనిపించట్లేదంటూ భార్య నీహారిక (29) పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు కూడా గుర్తించారు. దీంతో, వారు తెలంగాణ పోలీసులను సంప్రదించారు. ఇక దర్యాప్తు సందర్భంగా పోలీసులకు రమేశ్ భార్య నీహారికపై అనుమానం కలిగింది. ఆమెను అదుపులోకి తీసుకోగా చివరకు చేసిన నేరాన్ని ఆమె అంగీకరించక తప్పలేదు. తన ప్రేమికుడు, వెటర్నరీ డాక్టర్ అయిన నిఖిల్, మరో వ్యక్తి అంకుర్‌తో కలిసి భర్త రమేశ్‌ను హత్య చేసినట్టు అంగీకరించింది. ఈ క్రమంలో నీహారిక నేపథ్యానికి సంబంధించి పోలీసులు పలు కీలక విషయాలు వెలికి తీశారు.



## కులగణనపై భట్టి ఆసక్తికర పోస్ట్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28: తెలంగాణలో కులగణన ప్రక్రియ వేగవంతం అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. కులగణనలో తెలంగాణ ఒక మోడల్ అని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల అభిప్రాయానికి పట్టం కడుతామన్నారు. తాజాగా కులగణనపై సామాజిక వేత్తలు, మేధావులతో రాష్ట్ర సచివాలయంలో సమావేశం అవ్వడం జరిగిందని తెలిపారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ బహిరంగ సభలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేసి ఇచ్చిన హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. బీసీ సంక్షేమం అభ్యున్నతి పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరామ్, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, ప్రొఫెసర్ సింహాద్రి, సామాజిక విశ్లేషకుడు పాశం యాదగిరి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 4-5 తేదీల్లో రాష్ట్రంలో కులాల సర్వే ప్రారంభించి నవంబర్ 30 నాటికి పూర్తి చేసే అవకాశం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పిన విషయం తెలిసిందే. సర్వే కోసం 80 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను నియమించి వారికి తగిన శిక్షణ ఇస్తామని మంత్రి చెప్పారు.




## ఇది ఆత్మహత్య కాదు..

### హైడ్రా అనే అరాచక సంస్థతో రేవంత్ చేయించిన హత్య: కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28: హైడ్రా కూల్చివేతల భయం కారణంగా కూకట్ పల్లిలో ప్రాణాలు కోల్పోయిన బుచ్చమ్మ కుటుంబాన్ని కేటీఆర్ సోమవారం పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అర్థం, పర్థం లేకుండా ఆనాలోచితంగా గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టమొచ్చినట్లు కూకట్ పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేతలు చేశారని ఆయన ఆరోపించారు. హైడ్రా అనే బ్లాక్ మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పి%ొ%నోటీసులు ఇవ్వకుండానే మీ ఇళ్లు కూలగొడుతామంటూ భయానక వాతావారణం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిందని, పిల్లలు పుస్తకాలను తీసుకుంటామంటే కూడా తీసుకొనివ్వకుండా పేదల ఇళు ్ల కూలగొడుతున్నారన్నారు. ఎక్కడ నా ఇల్లు కూలగొడుతారమోనని 52 ఇళ్ల బుచ్చమ్మ అనే మహిళ మూడు రోజులు ఆందోళన చెంది ఆత్మహత్య చేసుకున్నారని, వాళ్ల కుటుంబాన్ని చూస్తే బాధనిపిస్తోంది. ఎంతో కష్టపడి మా బిడ్డలకు ఉపయోగపడతదని ఇళ్లు కట్టామని బుచ్చమ్మ కుటుంబ సభ్యులు చెబుతున్నారన్నారు కేటీఆర్. ఆలోచన, ప్రణాళిక, పద్ధతి లేకుండా చేశారు. వాళ్లే పర్మిషన్లు ఇచ్చి ట్యాక్స్ కట్టించుకొని వాళ్లే ఇల్లు కూలగొడుతారంట, హైడ్రా అనే సంస్థ కారణంగానే బుచ్చమ్మ బలవన్మరణం పొందారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ఆత్మహత్య కాదు. హైడ్రా అనే అరాచక సంస్థతో రేవంత్ రెడ్డి చేయించిన హత్య అని ఆయన ఆరోపించారు.

## హిందూ పండుగలపై ఎందుకు ద్వేషం! ..

### దీపావళి వేళ 144 సెక్షన్.. బీజేపీ ఆసక్తికర పోస్ట్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28: హైదరాబాద్ పరిధిలో నెల రోజుల పాటు 144 సెక్షన్ విధిస్తూ హైదరాబాద్ సీపీ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఆంక్షలు అక్టోబర్ 27 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 28 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఐదుగురికి మించి రోడ్లపై, ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రాంతాల్లో గుమిగూడొద్దని స్పష్టం చేశారు. నిరసనలు, ధర్నాలు ధర్నాచౌక్‌లో తప్ప ఇతర ప్రదేశాల్లో అనుమతి లేదు. ఊరేగింపులు, ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ బీజేపీ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసింది. ఒక వర్గానికి కొమ్ము కాస్తూ మరో వర్గంపై వివక్ష చూపడమేనా కాంగ్రెస సెక్యులరిజం? అని ప్రశ్నించింది. హిందూ పండుగలపై వివక్ష కొనసాగుతోందని ఆరోపించింది. ప్రతి పండుగకు ఏదో విధంగా కక్ష్య సాధింపు చర్యలు తీసుకుంటుందని ఫైర్ అయింది. హిందూ పండుగలపై కాంగ్రెస్‌కు ఎందుకింత ద్వేషం? అని ఫోటో పోస్ట్ చేసింది. దసరా నవరాత్రుల్లో డీజే బ్యాన్, దీపావళి పండుగ వేళలో 144 సెక్షన్, వినాయక నిమజ్జనంపై ఆంక్షలు పెట్టిన విధానం, బతుకమ్మ పండుగకు కరెంట్ తీసేసిన వైనం.. అని తెలంగాణ బీజేపీ పోస్టర్‌లో పేర్కొంది.

## మల్లన్నా మజాకా... మనవరాలి పెండ్లి కొచ్చిన సీఎం రేవంత్...మనవళ్లతో కాళ్లు మొక్కించిన సీన్ వైరల్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28: మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి మనవరాలు, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి , మమత దంపతుల కుమార్తె శ్రేయారెడ్డి వివాహ వేడుక ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. శంషాబాద్ లోని జీఎంఆర్ కన్వెన్షన్ లో వివాహం జరగగా.. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఇదే కార్యక్రమానికి బీఆర్ఎస్ , బీజేపీ పార్టీల నేతలు కూడా హాజరయ్యారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు స్టేజ్‌పైకి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లారు. ఈ క్రమంలోనే అక్కడే ఉన్న మాజీ మంత్రి మల్లారెడ్డి తన మనవళ్లను సీఎం రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకోవాలని చెప్పారు. దీంతో మనవళ్లు ఇద్దరూ సీఎం కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రస్తుతం ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియా లో వైరల్ గా మారింది.



హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 28 అక్టోబరు 2024



## రేవంత్ రెడ్డి మెదడు నిండా విషం తప్ప విజన్ లేదు.. హరీశ్‌రావు కామెంట్స్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , అక్టోబర్ 28: బడికి పోయే పిల్లల నుంచి మొదలుకుంటే పెన్షన్ తీసుకునే వృద్ధుల వరకు అందర్నీ రేవంత్ రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి మెదడు నిండా విషం తప్ప విజన్ లేదని హరీశ్‌రావు చురకలంటించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులు, నిరుద్యోగులను, ఇతర వర్గాలను అందర్నీ మోసం చేసి ఇవాళ ప్రతిపక్షంపై దాడులకు పాల్పడుతున్నాడు రేవంత్ రెడ్డి. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై నిలదీస్తే.. బీఆర్ఎస్ పార్టీ మీద దాడులకు తెగబడుతున్నారు. రేవంత్ మెదడు నిండా విషం తప్ప విజన్ లేదు. విజన్ ఉన్నోళ్లు ఇలా చేయరు. రాష్ట్రాన్ని దివాళా తీయించావు. రాష్ట్ర ఆదాయం పడిపోయిందంటే.. నీకు పరిపాలన చేయడం చేతకాక, విజన్ లేక, అవగాహన పెంచుకోక ఈ రాష్ట్రం పరువు తీస్తున్నావు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటింది

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 28: సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి ప్రజలకు ఓ వరంలా మారిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పారు. సోమవారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబర్ పేట నియోజకవర్గం పలు ప్రాంతాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.3లక్షల25 వేల విలువగల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవఖానల్లో చికిత్స పొందిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## రాష్ట్రంలో 70 మంది రెవెన్యూ అధికారుల బదిలీ

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , అక్టోబర్ 28: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ శాఖలో పెద్ద మార్పులను ప్రారంభించారు. ఆయన పుట్టిన రోజునే 70 మంది డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఒకేసారి బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు ప్రమోషన్స్ , బదిలీలపై మంత్రిని కలిసి ప్రస్తావించడంతో, ఈ మార్పులు జరిగినాయి. ఈ బదిలీల విండో చర్చనీయాంశంగా మారింది, ఎందుకంటే పలు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు , సివిల్ సప్లయిస్ శాఖల్లో పనిచేసే అధికారులను కూడా బదిలీ చేశారు. కొందరు తమ కోరిక మేరకు స్థానాలు పొందలేక పోయారు, అయితే మరికొందరు ప్రాధాన్యత కలిగిన డివిజన్లకు అనూహ్యంగా బదిలీ అయ్యారు.

## అంతా కేసీఆర్ ఆదేశాలతోనే ..

(మొదటి పేజీ తరువాయి)

ఇవన్నీ ప్రస్తావనకు రవచ్చే అవకాశాలున్నాయి. ఈ అంశాల క్రాస్ ఎగ్జామినేషన్ సందర్భంగానే ఇరిగేషన్ డిపార్టుమెంటుకు అప్పట్లో సెక్రెటరీలుగా వ్యవహరించిన బ్యూరోక్రాట్లు కూడా హాజరయ్యే అవకాశమున్నది. ఆ తర్వాతి దశలో విధాన నిర్ణయాలు తీసుకున్న పెద్దల నుంచి వివరాలను రామట్టవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన డాక్యుమెంట్లనీ జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలోని ఎంక్వయిరీ కమిషన్‌కు చేరుకున్నాయి. వ్యాప్కోస్ రూపొందించిన డీపీఆర్‌లో తొలుత లెక్కలేసుకున్న అంచనా వ్యయాన్ని ఆ తర్వాత కొన్ని సవరణలతో పెంచడానికి అప్పటి సీఎం హోదాలో కేసీఆర్ ఆమోదం తెలిపారని రిటైర్డ్ ఈ-ఇన్-సీ (రామగుండం) నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. క్రాస్ ఎగ్జామినేషన్ ప్రాసెస్‌లో భాగంగా మూడు రోజుల పాటు 277 ప్రశ్నలకు ఆయన నుంచి జస్టిస్ ఘోష్ సమాధానాలు రాబట్టారు. అంచనా వ్యయం పెంచాలనే నిర్ణయంతో పాటు మూడు బ్యారేజీల డిజైన్లు, డ్రాయింగ్‌లను ఖరారు చేయడానికి కూడా కేసీఆర్ ఆమోదం తెలిపినట్లు కమషన్‌కు వివరించారు. జస్టిస్ ఘోష్ ఎదుట సోమవారం హాజరైన నల్లా వెంకటేశ్వర్లు... మౌఖికంగా చెప్పిన సమాధానాలన్నింటికి సంబంధించిన డాక్యుమెంట్లను, సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల మినిట్స్ కాపీలను అందజేశారు. చివరకు బ్యారేజీలలో నీళ్లు నింపడానికి సైతం ప్రభుత్వ పెద్ద (అప్పటి సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి) నుంచే ఆదేశాలు వచ్చాయని తెలిపారు. తొలుత రూపొందించిన డీపీఆర్ లో ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని సవరిస్తూ అధికారులు చేసిన ప్రతిపాదనలను వివిధ సమావేశాల్లో చర్చించామని, చివరకు సీఎం హోదాలో కేసీఆర్ విధాన నిర్ణయం తీసుకుని ఆ ప్రపోజల్స్‌కు ఆమోదం తెలిపారని నల్లా వెంకటేశ్వర్లు వివరించారు. అన్నారం బ్యారేజీ యాక్సిస్‌కు సంబంధించి డీపీఆర్‌లో స్పష్టమైన నిర్ణయం ఉన్నా కేంద్ర జల సంఘం ఆమోదం లభించిన తర్వాత మార్పులు జరిగాని మూడు రోజుల ముందు చెప్పిన అంశాన్ని ధృవీకరించే తీరులో డాక్యుమెంట్లను, కమ్యూనికేషన్ ఉత్తర్వులను కమిషన్‌కు అందజేశారు. బ్యారేజీల డిజైన్లు, డ్రాయింగ్‌లు ఫైనల్ కావడానికి ముందు నిర్వహించిన జియో టెక్నికల్ ఫౌండేషన్ మ్యాప్‌లను, డ్రాయింగ్‌లను, టెక్నికల్ వివరాలను తెలియజేసే డాక్యుమెంట్లను కూడా సమర్పించారు. మూడు బ్యారేజీలకు సంబంధించిన విడివిడి డీపీఆర్‌లను, అంచనా వ్యయాన్ని, టెక్నికల్ అంశాల ప్రతులను కూడా కమిషన్‌కు ఇచ్చారు. షీట్ ఫైల్స్, సీకెంట్ ఫైల్స్, వెంట్స్, ఫ్లడ్ ఛానెల్స్ తదితర అంశాలను వివరించే డాక్యుమెంట్లను కూడా అందజేశారు.

మేడిగడ్డ బ్యారేజీలో ఏడవ బ్లాకులోని కొన్ని పిల్లర్లు భూమిలోకి కుంగిపోవడానికి, డ్యామేజీ కావడానికి దారితీసిన కారణాలపై జస్టిస్ ఘోష్ ప్రశ్నించగా.. ఆపరేషన్, మెయింటెనెన్స్ లేకపోవడంతో పాటు పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేయడం, డిశ్చార్జి పరిమాణం ఎక్కువగా ఉండడం, ఎనర్జీ డిస్సిమేషన్‌లో అంచనాలు తప్పడం కారణాలుగా పేర్కొన్నారు. అప్పటి సీఎంగా కేసీఆర్ ఆదేశాలతోనే మాగ్జిమమ్ స్థాయికి నీటిని స్టోర్ చేయాల్సి వచ్చిందని, టెక్నికల్‌గా టెయిల్ వాటర్ లభ్యత లేకపోవడం, గేట్ల ఆపరేషన్ సక్రమంగా లేకపోవడం కూడా ప్రధాన కారణాల్లో కొన్ని అని కమిషన్‌కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణం సమయంలో పనిచేసిన సీఈ, ఎస్ఈ, ఈఈల పేర్లను తీసుకున్న జస్టిస్ ఘోష్... సీకెంట్ ఫైల్స్ వాడాలంటూ సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ సీఈ ఇచ్చిన ఆదేశాలు, సూచనలకు సంబంధించిన ఫైళ్ళను కూడా కమిషన్‌కు అందజేశారు. బ్యారేజీల నిర్మాణానికి తప్పనిసరిగా అవసరమైన అనుమతుల జాబితాను కూడా అందించారు. తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చి లేబొరేటరీ చేసిన 2-డీ, 3-డీ స్టడీ రిపోర్టులను కూడా ఇచ్చారు.కాగా... ఇప్పటివరకూ టెక్నికల్ అంశాలపై పూర్తి ఫోకస్ పెట్టిన జస్టిస్ ఘోష్... ఆర్థిక అంశాలు, విధాన నిర్ణయాలకు సంబంధించిన ఎంక్వయిరీ, క్రాస్ ఎగ్జామినేషన్‌ను త్వరలో చేపట్టను న్నారు. ఆర్థిక అంశాలకు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సహా ఇరిగేషన్ డిపార్టుమెంటులోని అకౌంట్స్ విభాగం, ఫీల్డ్ ఇంజినీర్ల ప్రతిపాదనలు, హై పవర్ కమిటీలో జరిగిన చర్చలు, ఆమోదం తెలుపుతూ తీసుకున్న నిర్ణయాలు... ఇవన్నీ ప్రస్తావనకు రవచ్చే అవకాశాలున్నాయి. ఈ అంశాల క్రాస్ ఎగ్జామినేషన్ సందర్భంగానే ఇరిగేషన్ డిపార్టుమెంటుకు అప్పట్లో సెక్రెటరీలుగా వ్యవహరించిన బ్యూరోక్రాట్లు కూడా హాజరయ్యే అవకాశమున్నది. ఆ తర్వాతి దశలో విధాన నిర్ణయాలు తీసుకున్న పెద్దల నుంచి వివరాలను రామట్టవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## ఇది కర్ఫ్యూ కాదు.. దీపావళి పండుగకు ఎలాంటి ఆంక్షలు లేవు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , అక్టోబర్ 28: హైదరాబాద్ నగరంలో నెల రోజుల పాటు పోలీస్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉందన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 163 ప్రకారం ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేదం విధిస్తున్నట్లు వెల్లడించారు. ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. నవంబర్ 28వరకు వరకు నెలరోజుల పాటు ఆంక్షలు అమలులో ఉంటాయని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తాజాగా మరో ఎక్స్ వేదికగా మరో ప్రకటన విడుదల చేశారు. "ఈ ఆంక్షలకు దీపావళి పండుగ వేడుకలకు ఎలాంటి సంబంధం లేదు. అనేక రకాల ఆందోళనలు, సచివాలయం, సీఎం నివాసం, డీజీపీ కార్యాలయం, రాజ్‌భవన్ మొదలైన వాటిపై ఆకస్మిక దాడులకు కొన్ని గ్రూప్లు ప్లాన్ చేస్తున్నాయి. ఈ అంశంపై మాకు ఇంటెలిజెన్స్ నుంచి సమాచారం అందింది. అలాంటి వారిని అరెస్టు చేయడంలో పోలీసు చర్యకు చట్టపరమైన మద్దతునిచ్చేలా ఈ నోటిఫికేషన్ ఇవ్వబడింది. అవసరాన్ని బట్టి దేశవ్యాప్తంగా పోలీసులు దీన్ని చాలా మామూలుగా చేస్తారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నందున ఈ వివరణ ఇస్తున్నాం. ఇది కర్ఫ్యూ కాదు. కాబట్టి ఎలాంటి చింత వద్దు." అని ఆయన స్పష్టం చేశారు.

## ప్రకంపనలు రేపుతోన్న ఫామ్ హౌస్ పార్టీ ..రాజ్ పాకాల పిటిషన్ పై హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్: జన్వాడ ఫాంహౌస్ పార్టీ కేసులో తనను అక్రమంగా అరెస్టు చేయాలని చూస్తున్నారని హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలకు స్వల్ప ఊరట లభించింది. పోలీసుల ముందు హాజరు కావడానికి కోర్టు రెండు రోజుల టైం ఇచ్చింది. ఆ తర్వాత పోలీసుల విచారణకు హాజరు కావాలని కేసును విచారించిన జస్టిస్ విజయసేన్ రెడ్డి బెంచ్ సూచించింది. అయితే పోలీసుల విచారణకు సంపూర్ణంగా సహకరించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా జన్వాడ ఫాంహౌస్ కేసులో పోలీసులు విచారణను ముమ్మరం చేశారు. ఈ కేసులో ఏ2గా ఉన్న విజయ్ పోలీస్ స్టేషన్?లో విచారణకు హాజరు కాలేదు.

అయితే రెయిడ్ సమయంలో విజయ్ మద్దూరి తన మొబైల్ ఫోన్ దాచి పెట్టి వేరొక మహిళ ఫోన్ అందించినట్టు పోలీసులు గుర్తించారు. దాడులు జరిగిన సమయంలో తన పక్కనే ఉన్న భార్య నంబర్ అడిగితే థర్డ్ పర్సన్ నంబర్ ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించినట్టు సమాచారం. దాడులు జరుగుతున్న సమయంలోనే రాజ్ పాకాల పరారీ అయ్యారని చెబుతున్నారు. రాజ్ పాకాల, విజయ్ మద్దూరి నోరు విప్పితే అసలు విషయాలు బయటికి వచ్చే అవకాశం ఉందంటున్నారు.

## ఉత్సవాల సీజన్‌గా నవంబర్.. తిరుమలలో జరిగే విశేష కార్యక్రమాలు ఇవే..




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 28: కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీవారి ఆలయంలో నవంబర్ నెలలో ప్రత్యేక ఉత్సవాల సీజన్ గా మారింది. శ్రీవారి ఆలయంలో నిత్యం నిత్యోత్సవాలు, ప్రతి వారం వారోత్సవాలు, ప్రతి మాసం మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు.. ప్రతి సంవత్సరం కన్యామాసం శ్రవణా నక్షత్రంతో పూర్తి అయ్యేలా తొమ్మిది రోజులు పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఉన్న ప్రత్యేకత అంతా ఇంతా కాదు. తొమ్మిది రోజులు పాటు స్వామివారు 16 వాహనాలపై మాడ వీధులలో విహరిస్తూ భక్తులుకు దర్శనం ఇస్తారు. దీనితో పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఇదే తరహాలో నవంబర్ మాసంలో స్వామివారికి ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ముందుగా నవంబర్ 5వ తేదీన నాగుల చవితి సందర్భంగా శ్రీవారు పెద్దశేష వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు పెద్దశేష వాహనం పై మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇస్తారు మలయప్పస్వామి. వార్షిక బ్రహ్మోత్సవాలు తరువాత స్వామివారు పెద్దశేష వాహనాలపై భక్తులకు దర్శనం ఇచ్చేది ఒక్క నాగుల చవితి పర్వదినం రోజునే. అటు తరువాత 8వ తేదీన శ్రీవారి వార్షిక పుష్పయాగానికి అంకురార్పణ చెయ్యనున్నారు అర్చకులు. 9వ తేదీన వార్షిక పుష్పయాగం నిర్వహిస్తారు.. స్వామివారికి 10 టన్నలు పుష్పాలతో 7 సార్లు హృదయం వరకు పుష్పార్చన నిర్వహించనున్నారు అర్చకులు. శ్రీవారి ఆలయంలో కళ్యాణోత్సవం మండపంలో పుష్పయాగాని వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసింది టీటీడీ..

## ప్రియుడి డెత్ డేగా మారిన ప్రియురాలి బర్త్ డే



ఇయ్యాల్టి న్యూస్, సంగారెడ్డి , అక్టోబర్ 28: ప్రియురాలి బంధువులు కొట్టారని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మాలపాడ్ గ్రామంలో ఈ ఘటన జరిగింది. పుల్కల్ గ్రామానికి చెందిన ఓ యువతి, మాలపాడు గ్రామానికి చెందిన రంజిత్ రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఆదివారం రాత్రి యువతి బర్త్‌డే ఉండడంతో రంజిత్ పుల్కల్‌కు వెళ్లి యువతిని కలిశాడు. యువతితో రంజిత్ చనువుగా ఉండడాన్ని యువతి కుటుంబసభ్యులు గమనించారు. ఆగ్రహంతో రంజిత్‌పై దాడి చేశారు. ఈ అవమానాన్ని తట్టుకోలేక రంజిత్ సింగూర్ బ్యాక్ వాటర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో యువతి కుటుంబ సభ్యులే కొట్టి చంపేశారని మృతుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 28: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాని కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, పొలినేని రామ్మోహన్ రావు, చందు పటేల్ తదితరులు పాల్గొన్నారు,



## బహిరంగ సభను జయప్రదం చేయండి: సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

ఇయ్యాల్టి న్యూస్, హనుమకొండ, అక్టోబర్ 28: మహబూబాద్ జిల్లా కంబాలపల్లి లో నవంబర్ 1న నిర్వహిస్తున్న అమరవీరుల సంస్కరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న, జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ పిలుపునిచ్చారు. సోమవారం బట్టు అంజయ్య స్మారక భవనంలో ఇందుకు సంబంధించిన కర పత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ నాయకులు బట్టు చైతన్య, సామ పాపయ్య, బోనగిరి మధు, తెల బోయిన లక్ష్మయ్య, పర్వత కోటేష్, తెలబోయిన కృష్ణ , విజయ్, శ్యామ్, సుష్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన చిరు జ్ఞాపిక.. ఆనందంతో పొంగిపోయిన సీఎం చంద్రబాబు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 28: తన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడును నేరుగా కలిసి తీపి చిరు జ్ఞాపికను అందించి ంది ఓ విద్యార్థిని. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. గుర్తుగా ఏదైనా మంచి బహుమ తి ఇవ్వాలని నిర్ణయించుకుంది. తన ఆర్థిక పరిస్థితి ఎందుకూ సహకరించకపోవడంతో తల్లడిల్లిపోయింది. తన స్వహస్తాలతో గీసిన సీఎం చంద్రబాబు రేఖాచిత్రాన్ని తీసుకొని సోమవారం సచివాలయానికి వచ్చింది. తాను గీసిన చిత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేయడంతో చంద్ర బాబు నాయుడు ఆనందంతో మురిసిపోయారు."సంపద సృష్టించి పేదవారికి పంచి ఇచ్చే పెన్నిధికి ఒక పేద విద్యార్థి ఇచ్చే చిరుజ్ఞాపిక' అంటూ చిత్రంపై ఆ విద్యార్థిని రాసింది. ఇది చూసి ముగ్ధుడైన చంద్రబాబు చిన్నారి లాస్యను అభినందించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. చంద్రబాబు నాయుడిని నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందజేయడంతో లాస్య ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

నేషనల్, ఇంటర్నేషనల్, క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 28 అక్టోబరు 2024



# త్వరలోనే 'మేడిన్ ఇండియా' విమానాలు: ప్రధాని మోదీ




ఇయ్యాల్టి న్యూస్, గుజరాత్, అక్టోబర్ 28: భారత్‌ను ఏవియేషన్ హబ్‌గా మార్చేందుకు ఎప్పుడో పని ఆరంభించామని ప్రధాని మోదీ అన్నారు. గత దశాబ్దంలో ఈ రంగంలోని మార్పు, గ్రోత్‌ను అందరూ గమనించే ఉంటారని చెప్పారు. 'ఈ ఎకోసిస్టమ్ ఫ్యూచర్‌లో మేడిన్ ఇండియా పౌర విమానాలకు దారి చూపిస్తుంది. భారత ఎయిర్‌లైన్స్ ఇప్పటికే 1200 విమానాలకు ఆర్డర్లు ఇచ్చాయి. ఎఫ్ఏఎల్ వాటి తయారీ, డిజైనింగ్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచ అవసరాలను భారత్ తీరుస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ సోమవారం గుజరాత్‌లోని వడోదరలో విమానాల తయారీ కేంద్రాన్ని సంయుక్తంగా ప్రారంభించారు. విమానాల తయారీ కేంద్రం రక్షణ సామర్థ్యాలను పెంపొందిస్తుందని, భారత్,, స్పెయిన్ మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందని మోదీ అన్నారు. ఈరోజు నుంచి భారత్, స్పెయిన్ భాగస్వామ్యానికి కొత్త దిశానిర్దేశం చేస్తున్నామని, సీ-295 విమానాల ఉత్పత్తి కర్మాగారాన్ని ప్రారంభిస్తున్నామని, ఈ ఫ్యాక్టరీ భారత్-స్పెయిన్ సంబంధాలను బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. "ఇది మా 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' మిషన్‌ను కూడా బలోపేతం చేస్తుంది. ఈ పర్యావరణ వ్యవస్థ దేశంలో మొట్టమొదటి పౌర విమానాన్ని తయారు చేయడంలో సహాయపడుతుంది" అని ప్రధాని మోదీ తెలిపారు. భారతదేశ రక్షణ సామర్థ్యాలను ఆధునీకరించడానికి తోడ్పడటంతో పాటు, ఈ సదుపాయం సాంకేతిక అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని శాంచెజ్ వ్యాఖ్యానించారు.

# ఆస్తి కోసం ప్రియుడితో కలిసి భార్య ఘాతుకం

## భర్తకు ఆహారంలో స్లో పాయిజన్ ఇచ్చి హత్య..!



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 28: ప్రియుడి మోజులో పడి ఓ భార్య కట్టుకున్న భర్తను కడతేర్చింది. అదీ కూడా పక్కా ప్లాన్‌తో చేసింది. రోజూ భోజనంలో స్లోపాయిజన్ కలిపి ఇచ్చేది. రోజురోజుకీ ఇలా శరీరం మొత్తం విషమయం అవడంతో ఆ భర్త కన్నుమూశాడు. ఇలా భర్తను అడ్డు తొలగిస్తే.. అతడి ఆస్తిని కాజేసి, ప్రియుడితో సంతోషంగా ఉండొచ్చని సదరు భార్య ప్లాన్ వేసింది. కానీ చివరకు పోలీసులకు చిక్కడంతో మొత్తం కథ అడ్డం తిరిగింది. ఈ ఘటన హైదరాబాద్‌లో వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే..కర్కాల హిర్గానాకు చెందిన ప్రతిమ (36), బాలకృష్ణ(44) దంపతులు. ప్రతిమ స్థానికంగా బ్యూటీ పార్లర్ నడిపేది. అయితే ఆమెకు దిలీప్ హెగ్డే (28) అనే మరో యువకుడితో ఇటీవల పరిచయం ఏర్పడింది. వీరి పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. వీరిద్దరూ కలిసి బాలకృష్ణ అడ్డు తొలగిస్తే అతడి ఆస్తి మొత్తం వీరి చేతికి వస్తుందని అనుకున్నారు. అంతే.. అతడిని చంపేందుకు ప్లాన్ వేశారు. ప్లాన్ ప్రకారం.. ప్రతిమ భర్త బాలకృష్ణకు రోజూ ఆహారంలో పారామౌర్ అనే స్లో పాయిజన్ కలిపి ఇచ్చేంది. దీంతో అతడి ఆరోగ్యం రోజురోజుకీ సన్నగిల్ల సాగింది. ఈ క్రమంలో బాలకృష్ణ గత 25 రోజులుగా జ్వరం, వాంతులతో బాధపడసాగాడు. తీవ్ర అనారోగ్యానికి గురైన అతడిని కర్కాలలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడ వైద్యులు అతను జాండిస్‌తో బాధపడుతున్నాడని కుటుంబ సభ్యులకు తెలిపారు. అనంతరం మణిపాల్, మంగళూరు, బెంగళూరులోని ఆసుపత్రులకు తరలించారు. బాలకృష్ణ కోలుకునే సూచనలు కనిపించకపోవడంతో ఆయన పరిస్థితి విషమంగా మారింది. ఆయుర్వేద చికిత్స ప్రారంభించేందుకు అక్టోబరు 19 రాత్రి అజేకర్‌లోని ఇంటికి తీసుకెళ్లారు. మరుసటి రోజే హత్యకు గురైనట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో అక్టోబరు 20న ప్రతిమ, దిలీప్‌లు ఆహారంలో బాలకృష్ణకు విషపదార్థాలు కలిపి ఇచ్చారు. అనంతరం అతడి గొంతు నులిమి హత్య చేశారు. తన భర్త హఠాన్మరణం చెందాడని ప్రతిమ అందరినీ నమ్మించింది. అనంతరం అక్కడికి చేరుకున్న ప్రతిమ అన్నయ్య, ఇతర బంధువులు బాలకృష్ణ ముఖం, మెడపై గాయాలు ఉండటం గమనించారు. ఆ గాయాలు వాటర్ బాటిల్ల వల్ల తగిలాయని చెప్పింది. కానీ సందీప్ మాత్రం అనుమానంతో ఆరా తీయగా మొత్తం ప్లాన్ బయటపడింది.సందీప్ మాత్రం ఆమె చెప్పే కథను నమ్మలేదు. ప్రతిమకు రీల్స్ చేసి వాటిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసే అలవాటు ఉంది. ఆ రీల్స్‌లో తరచూ ఆమెతో దిలీప్ కనిపించేవాడు. బాలకృష్ణ మృతిపై అనుమానంతో ప్రతిమ అన్నయ్య సందీప్ అసలేం జరిగిందని గట్టిగా అడగటంతో అసలు విషయం చెప్పింది.. అక్టోబర్ 20వ తేదీ అర్ధరాత్రి 1.30 గంటలకు తన భర్తను దిలీప్‌తో కలిసి హత్య చేశామని.. అంతకు ముందు దిలీప్ సూచనల మేరకు ప్రతిమ తన భర్తను నెమ్మదిగా చంపేస్తుందని ఆహారంలో స్లో పాయిజన్ కలిపి భర్తకు ఇచ్చిందని ప్రతిమ వెల్లడించింది. అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో దిలీప్‌కు ఫోన్ చేసి, అతడిని పిలిపించి బాలకృష్ణ గొంతు నులిమి చంపేసినట్లు తెలిపింది. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో బంధువులకు ఫోన్ చేసి, తన భర్త మరణించాడని చెప్పి అందరినీ నమ్మించినట్లు తెలిపింది. ప్రతిమ నేరం అంగీకరించడంతో అదంతా రికార్డు చేసి, పోలీసులకు అందించాడు సందీప్. తన చెల్లెలె ప్రతిమతోపాటు ఆమె ప్రియుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు నిందితులు ఇద్దరినీ అరెస్ట్ చేశారు. దిలీప్ మొబైల్ ఫోన్, స్కూటర్, కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దిలీప్ విషాన్ని కొనుగోలు చేసిన దుకాణం నుండి అదనపు సమాచారాన్ని సేకరించారు. మరణానికి గల కారణాలను నిర్ధారించేందుకు బాలకృష్ణ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ టైటిల్... భారత మహిళదే..



ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, అక్టోబర్ 28: థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024 టైటిల్‌ను భారత మహిళ గెలుచుకుంది. దేశ చరిత్రలోనే తొలిసారి గోల్డెన్ క్రౌన్ నమోదైంది. దీంతో.. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా రేచల్ గుప్తా నిలిచారు. పంజాబ్ జలంధర్‌కు చెందిన 20 ఏళ్ల రేచల్.. 70కి పైగా దేశాలకు చెందిన పోటీదారులను ఓడించింది. 2022లో మిస్ సూపర్ టాలెంట్ ఆఫ్ ది వరల్డ్ టైటిల్ గెలుచుకోగా.. తాజాగా ప్రతిష్టాత్మక మిస్ గ్రాండ్ ఇండియా టైటిట్‌ను సొంతం చేసుకుంది. బ్యాంకాక్‌లోని %వీ+×% హాల్‌లో జరిగిన ఈ పోటీల్లో 70 దేశాలకు చెందిన సుందరాంగులు పాల్గొన్నారు. వారందరిని వెనక్కి నెట్టి రేచల్ ఈ ఘనత సాధించారు. అయితే.. ఈ విజయంతో రేచల్ 'గ్రాండ్ పీజెంట్ చాయిస్' అవార్డును కూడా గెలుచుకుని మిస్ యూనివర్స్ 2000 లారా దత్తా సరసన చేరింది. ఈ విజయాన్ని రేచల్ గుప్తా.. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసుకున్నారు. భారతదేశ చరిత్రలోనే తొలిసారి గోల్డెన్ క్రౌన్‌ను గెలుచుకున్నట్టు ఆమె పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్?లో ఆమెకు మిలియన్ మంది ఫాలోవర్లు ఉన్నారు (10 లక్షల మందికి పైగా). మరోవైపు.. మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ టైటిల్ సాధించడంతో.. ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు. రేచల్ విజయం దేశం గర్వించేలా ఉందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కాగా.. మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024 విజేతగా నిలిచిన రాచెల్ గ్లోబల్ అంబాసిడర్?గా ప్రపంచ శాంతి స్థిరత్వంపై ప్రచారం కల్పిస్తారు.

# చైనా, రష్యా మద్దతుతో ఇరాన్ ఎమర్జెనీ మీటింగ్‌కు పిలుపు..

## ఇజ్రాయెల్ ఎటాక్‌పై యూఎన్‌లో చర్చ



ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, అక్టోబర్ 28: ఇజ్రాయెల్ ముందే హెచ్చరించినట్టుగా ఇరాం పై దాడులకు తెగబడింది. శనివారం ఇరాన్ వైమానికి స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. దీంతో తమ లక్ష్యాలను పూర్తి చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ వైమానికి స్థావరాలు ధ్వంసం అయినట్లుగా తెలుస్తోంది. అయితే ఇజ్రాయెల్ దాడుల్లో నలుగురు సైనికులు, ఒక పౌరుడు చనిపోయినట్లు ఇరాన్ వెల్లడించింది. అయితే ఇజ్రాయెల్ దాడులను తిప్పికొట్టినట్లు ఇరాన్ చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ దాడులపై ఇరాన్ అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చింది. చైనా, రష్యా, అల్జీరియా మద్దతుతో ఐక్యరాజ్యసమితిలో ఎమర్జెన్సీ మీటింగ్‌కు ఇరాన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘి.. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్, భద్రతా మండలి అధ్యక్షుడికి శనివారం రాసిన లేఖ రాశారు. ఇజ్రాయెల్ దురాక్రమణల పర్యవసానాలను పరిగణనలోకి తీసుకుని.. నిర్ణయాత్మక వైఖరిని తీసుకోవాలని లేఖలో మంత్రి కోరారు. ఇజ్రాయెల్ చర్యలను ఖండించాలని 15 మంది సభ్యుల భద్రతా మండలిని ఆయన కోరారు. ఈ మేరకు ఇరాన్ మీడియా వెల్లడించింది. ఇరాన్ విజ్ఞప్తి మేరకు యూఎన్ అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ఇరాన్‌కు రష్యా, చైనా, అల్జీరియా మద్దతు తెలిపింది. గత శనివారం)న ఖుజెస్తాన్, ఇలామ్, టెహ్రాన్ ప్రావిన్స్‌లోని అనే ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఇరాన్ రక్షణ వ్యవస్థకు సంబంధించిన ప్రాంతాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో నలుగురు ఇరాన్ సైనికులు, ఒక పౌరుడు మరణించాడు.

# వీడికి పోయేకాలం దగ్గరిదాకా వచ్చింది.. కానీ..జస్ట్ మిస్ అంతే?



ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, అక్టోబర్ 28:ఈ మధ్యకాలంలో యువత మితిమీరిపోతున్నారు. ఇన్‌స్టా, యూట్యూబ్ రీల్స్ అనే పేరుతో ఓవర్‌నైట్ పాపులారిటీ సంపాదించేందుకు ప్రాణాలను సైతం లెక్క చెయ్యట్లేదు. మరికొందరైతే.. రిస్క్ అని తెలిసీ కూడా ప్రమాదకరమైన స్టంట్స్ చేస్తూ అందరిని షాక్‌కు గురి చేస్తున్నారు. ఇక అలాంటి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ఆ కోవకు చెందిన ఓ వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. కత్తులపై విన్యాసం చేస్తోన్న ఓ యువకుడికి.. చివరికి ఏం జరిగిందో.. ఈ వీడియోలో చూసేయండి.వైరల్ వీడియో ప్రకారం.. ఓ యువకుడు చుట్టూ కత్తులు ఏర్పాటు చేసుకుని.. వాటి మధ్యలో ఓ పాత టైరు.. దాని మధ్యలో రెండు ఇటుకలు పెట్టాడు. అలాగే ఆ ఇటుకల మధ్యలో కూడా ఒక కత్తి పాతిపెట్టాడు. చివరికి రెండు కాళ్లను ఆ రెండు ఇటుకలపై పెట్టి స్టంట్ చేయడానికి సిద్ధమయ్యాడు. వెనక్కి పల్టీ కొట్టి.. మళ్లీ ఆ ఇటుకలపై నిలబడాలని అనుకున్న అతడికి చివరిలో ఊహించని షాక్ తగిలింది. స్టంట్ అయ్యాక ఇటుకపై పడాల్సిన కాలు.. కాస్తా కత్తిపై పడుతుంది. ఆ కత్తి అతడి షూలో గుచ్చుకుంటుంది. అటు అతడి తల్లి ఇలాంటి విన్యాసాలు చెయ్యొద్దని వారిస్తున్నా.. ఆమె మాట వినిపించుకోకుండా డేంజరస్ స్టంట్ చేశాడు మనోడు. కాగా, ఈ స్టంట్‌లో అతడి కాలికి గాయం అయ్యిందో.. లేదో తెలియదు గానీ.. ఈ వీడియో మాత్రం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# అర్ధరాత్రి బీఎండబ్ల్యూ కారులో వచ్చి యువతి దొంగతనం..

## ఏం కొట్టేసిందో తెలిస్తే షాకే...



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 28:లగ్జరీ కారులో వచ్చిన ఓ యువతి అర్ధరాత్రి చీప్‌గా ఓ ఇంటి ముందున్న పూలకుండీని తీసుకుని ఉడాయించింది. చుట్టు పక్కలున్న జనాలు లగ్జరీ కారును, ఆమెను తిప్పితిప్పి చూసి నోటి మీద వేలేసుకున్నారు. ఆమె మాత్రం ఇదేమీ పట్టించుకోకుండా ఎంచక్కా కారులో పూల కుండీ ఉంచి, డ్రైవ్ చేసుకుంటూ వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ విచిత్ర ఘటన ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..

నోయిడాలోని ఓ దుకాణం బయట మెరూన్ కలర్ బీఎండబ్ల్యూ కారు వచ్చి ఆగడం వీడియోలో కనిపిస్తుంది. ఇందులో నుంచి ఓ యువతి దిగి దుకాణం ముందుకు వస్తుంది. అనంతరం అక్కడే ఉన్న పూల కుండీలలో ఒకదానిని ఎంచుకుని కారు డోర్ తెరచి అందులో పెట్టడం వీడియోలో కనిపిస్తుంది. మహిళ షాప్ ముందున్న పూల కుండీ దొంగిలించడాన్ని గమనించిన స్థానికులు ఆమెతో గొడవకు దిగడం వీడియోలో కనిపిస్తుంది. అయితే సదరు మహిళ సమాధానం విన్న వారంతా షాక్ అయ్యారు. 'నేను ప్రతిరోజూ ఒక కుండ పూల కుండీ తీసుకెళ్తున్నాను. ఈ మధ్య కాలంలో అదే స్థలం నుంచి మరో రెండు కుండీలు కూడా తీసుకెళ్లాను. భవిష్యత్తులో మరిన్ని కుండీలు దొంగిలిస్తానని' ఆ మహిళ చెప్పడంతో వారంతా నోరెళ్లపెట్టారు. అనంతరం ఆ మహిళ తన కారులో పూల కుండీతో సహా అక్కడి నుంచి ఉడాచించింది. ఈ సంఘటన శుక్రవారం (అక్టోబర్ 25) రాత్రి 12 గంటల ప్రాంతంలో సెక్టార్-18లో జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్గా మారింది. కుండీని దొంగిలించేందుకు లగ్జరీ కారులో వస్తున్న మహిళను చూసి నెటిజన్లు సైతం పరేషాన్ అవుతున్నారు.

# ప్రియాంకాగాంధీ నామినేషన్ పత్రాలపై కీలక ప్రకటన



ఇయ్యాల్టి న్యూస్, కేరళ, అక్టోబర్ 28:కాంగ్రెస్ అగ్ర ప్రియాంకాగాంధీ నామినేషన్ పత్రాలపై అధికారులు కీలక ప్రకటన చేశారు. ఈనెల 23న ప్రియాంకాగాంధీ వయనాడ్ కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అగ్ర నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి ఆమె నామినేషన్ వేశారు. అయితే తాజాగా ప్రియాంక నామినేషన్ పత్రాలు ఆమోదం పొందినట్లు సోమవారం అధికారులు ప్రకటించారు. ప్రియాంక నామినేషన్ తర్వాత బీజేపీ విమర్శలు గుప్పించింది. ఆమె ఆస్తులు, భర్త ఆస్తులపై ఆరోపణలు గుప్పించారు. అఫిడవిట్‌లో ప్రియాంక ఆస్తులు రూ.12 కోట్లు ఉండగా.. భర్త రాబర్ట్ వాద్రా ఆస్తులు రూ.66 కోట్లు ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. మొత్తానికి ప్రియాంక నామినేషన్ ఆమోదం పొందడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సోమవారం నుంచి రెండు రోజుల పాటు కొండ నియోజకవర్గంలో ప్రియాంక ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఓటర్లతో మమేకమై బహిరంగ సభల్లో పాల్గొని ప్రచారం చేయనున్నారు.

# ట్రాంప్-కమల హారిస్.. ఇద్దరిలో భారత్‌కు ఎవరు బెస్ట్..

## జైశంకర్ సమాధానం..



ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, అక్టోబర్ 28: అమెరికాలో అధ్యక్ష ఎన్నికల తేదీ సమీపిస్తోంది. ఈసారి అమెరికా అధ్యక్షుడు ఎవరు అవుతారనే దానిపై యావత్ ప్రపంచం దృష్టి ఉంది. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కమలా హారిస్‌తో తలపడుతున్నారు. కాగా.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కి ఓ ప్రశ్న అడిగారు. ట్రంప్ కమలా హారిస్‌లో ఎవరకు బెటర్.. భారత్‌కి ఎవరు మద్దతు తెలుపతారని ప్రశ్నించారు. మనకెందుకులే అని జైశంకర్ నవ్వుతూ చెప్పారు. తాము ఈ అంశాన్ని నిర్ధారించామని.. తమకు ఎవ్వరు అధ్యక్షులైన పర్వాలేదని స్పష్టం చేశారు. క్లింటన్, బుష్, ఒబామా, ట్రంప్, బిడెన్ ఇలా ఐదుగురు వేర్వేరు అధ్యక్షులు వారి వ్యక్తిత్వం, రాజకీయాలు చూస్తే వీరంతా ఒకరికొకరు పూర్తి భిన్నంగా ఉన్నారని విదేశాంగ మంత్రి అన్నారు. కానీ భారతదేశంతో సంబంధాల విషయానికి వస్తే.. ప్రతి రాష్ట్రపతికి భారతదేశంతో బలమైన సంబంధాలు ఉన్నాయన్నారు. ఈరోజుకీ రెండు దేశాల మధ్య ఉమ్మడి ప్రయోజనాలు ఉన్నాయని, ఎవరు అధ్యక్షుడైనా మన వ్యూహం ఇలాగే ఉండాలని చూస్తున్నామన్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
మంగళవారం 28 అక్టోబరు 2024



చూసి మురాల్సే

## ఏఎన్ఆర్ జాతీయ అవార్డు అందుకున్న చిరంజీవి..ముఖ్య అతిథిగా అమితాబ్ బచ్చన్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 28: ఏఎన్నార్ జాతీయ అవార్డ్‌ని మెగాస్టార్ చిరంజీవికి అందించారు. అందుకు సంబంధించిన ఒక ఘనమైన వేడుక కూడా నిర్వహించారు. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్ లో జరిగిన ఈ వేడుకలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ తన చేతులమీదుగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఏఎన్నార్ అవార్డును అందజేశారు. నిజానికి 2024 సంవత్సరానికిగానూ మెగాస్టార్ చిరంజీవిని ఏఎన్నార్ జాతీయ అవార్డు వరించింది. ఈ విషయాన్ని శతజయంతి రోజునే అక్కినేని నాగార్జున అధికారికంగా ప్రకటించారు. అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన అక్కినేని జాతీయ పురస్కార వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ చిరంజీవికి పురస్కారాన్ని అతిరథ మహారథుల సమక్షంలో ప్రదానం చేశారు. ఈ వేడుకకు చిరంజీవి కుటుంబ సభ్యులు, నాగార్జున కుటుంబ సభ్యులతోపాటు పలువురు నటీనటులు, దర్శక నిర్మాతలు సహా పలు రంగాల ప్రముఖులు హాజరయ్యారు.

దీపావళి స్పెషల్..


## తళుక్కుమంటున్న తమన్నా.. ఫొటోలు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 28హీరోయిన్ తమన్నా తాజాగా ఓ బాలీవుడ్ దీపావళి పార్టీలో ఇలా తళుక్కుమని మెరిపించింది.



## లైగర్ బ్యూటీ అందాల ఆరబోతకు నో లిమిట్స్.. మైండ్ బ్లోయింగ్ పిక్స్ వైరల్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 28: బాలీవుడ్ హాట్ బ్యూటీ అనన్య పాండే గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. లైగర్ మూవీతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన అమ్మడు తెలుగు ప్రేక్షకులను తన అందాలతో మెస్మరైజ్ చేసేంది. ప్రస్తుతం ఈ బ్యూటీ హాట్ ఫోటోలు ఇన్స్టాగ్రామ్ లో తెగ వైరలవుతున్నాయి. మీరు కూడా ఓ లూక్కేయండి.



## హైదరాబాద్‌లో 144 సెక్షన్..

## నిరాశలో అల్లు అర్జున్ అభిమానులు.. పుష్ప 2 ఈవెంట్ లేనట్టేనా..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 28: తాజాగా హైదరాబాద్ లో నెల రోజులపాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ నేడు ప్రకటించారు. దీని ప్రకారం సభలు, సమావేశాలు, దర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నెల రోజుల పాటు హైదరాబాద్ లో నిషేధం. పబ్లిక్ ప్లేసెస్ లో ఐదుగురికి మించి గుమికూడినా చర్యలు తీసుకుంటామని తెలిపారు పోలీసులు. నవంబర్ 28 వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి.అయితే ఈ ఆంక్షలతో అల్లు అర్జున్ అభిమానులు నిరాశ చెందుతున్నారు. ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న పుష్ప 2 సినిమా డిసెంబర్ 5న రిలీజ్ కాబోతుంది. పాన్ ఇండియా కావడంతో దేశమంతా ప్రమోషన్స్ చేయనున్నారు. దీంతో నవంబర్ చివర్లోనే హైదరాబాద్ లో ఓ పబ్లిక్ ఈవెంట్ పెట్టాలనుకున్నారట పుష్ప టీమ్. ఇప్పుడు పోలీసులు 144 సెక్షన్ పెట్టడంతో ఆ ఈవెంట్ కి పర్మిషన్ రాదని భావిస్తున్నారు. పుష్ప 2 కి భారీగానే ప్రమోషన్స్ చేస్తామని, హైదరాబాద్, ఏపీలో ఈవెంట్స్ పెడతామని నిర్మాతలు ఇటీవల తెలిపారు. ఇప్పుడు హైదరాబాద్ పోలీసులు తీసుకున్న నిర్ణయంలో హైదరాబాద్ లో మాత్రం పుష్ప 2 ఈవెంట్ ఉండకపోవచ్చు అని ఫ్యాన్స్ బాధపడుతున్నారు. ఒకవేళ హైదరాబాద్ లో ఈవెంట్ ఉంటే నవంబర్ 28 తర్వాత పెట్టుకోవాలి. మరి అప్పుడైనా ఓపెన్ గ్రౌండ్ ఈవెంట్ కు పర్మిషన్ ఇస్తారా చూడాలి. లేక మొన్న దేవర లాగే ఎలాంటి ప్రమోషన్స్ లేకుండా పుష్ప 2 రిలీజ్ చేస్తారా చూడాలి.





## దీపావళి స్పెషల్.. హాట్ హాట్ గా పూజాహెగ్డే పరువాలు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 28: హీరోయిన్ పూజాహెగ్డే తాజాగా బాలీవుడ్ లోని ఓ దీపావళి ఈవెంట్ కు ఇలా హాట్ హాట్ గా హాజరయి అలరించింది.



## అమలా పాల్ బర్త్ డే స్పెషల్.. హాట్ ఫొటోలు షేర్ చేసిన హీరోయిన్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 28: తాజాగా అమలాపాల్ బర్త్ డేకి భర్తతో కలిసి బాలి వెళ్లి సెలబ్రేట్ చేసుకుంది. తన సెలబ్రేషన్స్ లో పలు హాట్ ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.